మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శనివారం SATURDAY 24.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 16 Pages: 16 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 60 ‖ వెల (Price) రూ.6.50

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


పంచమి

శనివారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-35. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి ఉదయం 7-52 వరకు, తదుపరి షష్ఠి తెల్లవారుజామున 5-31 వరకు. నక్షత్రం: అశ్విని సాయంత్రం 6-06 వరకు. వర్జ్యం: పగలు 2-24 నుంచి పగలు 3-53 వరకు, పునర్ వర్జ్యం రాత్రి 3-10 నుంచి తెల్లవారుజామున 4-40 వరకు. రాహుకాలం: ఉదయం 9-10 నుంచి ఉదయం 10-44 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-01 నుంచి ఉదయం 7-42 వరకు. అమృతకాలం: ఉదయం 11-26 నుంచి పగలు 12-54 వరకు.



**27 మంది భారతీయుల దుర్మరణం**

- నేపాల్‌లో నదిలోకి దూసుకెళ్లిన యాత్రికుల బస్సు › 14

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# రేవంత్ రాజకీయ హైడ్రామా!




*గండిపేట జలాశయానికి వెళ్లే దారిలోనే ఉన్న రెండు నిర్మాణాలు ఇవి.. నిజానికి ఎడమవైపు ఉన్న కట్టడం జలాశయానికి మరింత సమీపంలో ఉన్నది. అయినా, హైడ్రా కుడివైపు ఉన్న నిర్మాణాన్ని మాత్రమే కూల్చివేసింది. కుడివైపునే, దానికంటే ముందు నిర్మాణంలో ఉన్న మరో కట్టడాన్ని అది ముట్టుకోలేదు. ఎడమవైపు ఉన్న కట్టడం చేసిన ఒప్పేమిటి? కుడివైపు ఉన్న కట్టడం చేసిన తప్పేమిటి. ఒకదాన్ని కొట్టి మరోదాన్ని నిలబెట్టడంలో మాయేమిటి?*




## వీటిని కూల్చే దమ్ముందా!

*ఇది రాష్ట్రమంత్రి, కాంగ్రెస్ ముఖ్యనేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి హిమాయత్‌సాగర్ జలాశయం సమీపంలో ఉన్న విశాలమైన ఫామ్‌హౌస్ (ఎర్రటి పెంకులతో ఉన్నది). దాని పక్కనే నల్లటి పైకప్పుతో ఉన్నది ఆయన సోదరుడి ఫామ్‌హౌస్‌గా చెప్తారు*

- హైడ్రా పరిధి, కూల్చివేతలపై ఎన్నెన్నో సందేహాలు
- అసలు జంట జలాశయాల ఎఫ్‌టీఎల్‌పై స్పష్టతుందా?
- జలమండలి చిత్రపటాల్లోనే రెండు లెక్కలు ఎందుకు?
- హద్దు రాళ్లలో ఉన్నవెన్ని? జల సమాధి అయినవెన్ని?
- జలాశయాల్ని పర్యవేక్షించే జలమండలి ఏం చేస్తున్నది?
- ఎఫ్‌టీఎల్ సంగతి సరే; మరి బఫర్‌జోన్‌ను కాపాడేదెవరు?
- కొన్నింటిని వదిలి, కొన్నింటినే కొట్టి.. ఇదీ హైడ్రా పని
- తన పరిధిలో లేని మూడు గ్రామాల్లోనూ కూల్చుడు

రాజకీయం చిత్రమైనది. పైకి కనిపించేది ఒకటి, లోపలి మర్మం మరొకటి! అక్రమమేదైనా అక్రమమే. రాజకీయమే జీవితం అనుకున్న వాళ్లకు తన వాళ్లంతా సక్రమంగా, రాజకీయ ప్రత్యర్థులు మాత్రమే అక్రమంగా కనిపిస్తారు. ప్రస్తుతం హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న వ్యవహారం కూడా అచ్చం ఇలాగే ఉంది. కేసీఆర్ కుటుంబ సభ్యులపై బురద జల్లడమే లక్ష్యంగా సాగుతున్న 'బద్నాం రాజకీయం' టార్గెట్ కూడా ఇదే. జరగనిది జరిగినట్టు, జరిగినది జరగనట్టు మాయచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు లేనిది ఉన్నట్టు, ఉన్నది లేనట్టు రాష్ట్ర ప్రజలను భ్రమింపజేయడానికి హైడ్రాను వాడుకుంటున్నది. కేటీఆర్ ఫామ్‌హౌస్ అంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారానికి తెగబడింది. అసలు హైదరాబాద్ జంట జలాశయాల సమీపంలో పరిస్థితి ఏమిటి? ఎవరెవరికి ఫామ్‌హౌస్‌లు ఉన్నాయి? వారిలో కాంగ్రెస్ ప్రముఖులెవరు? ఎఫ్‌టీఎల్‌లో ఉన్నవేమిటి? బఫర్ జోన్‌లో ఉన్నవేమిటి? అసలు హైకోర్టు అడిగినట్టు ఎఫ్‌టీఎల్‌ను ఎవరు నిర్ధారించారు? మరి కొందరివే ఎందుకు కూలుస్తున్నారు? కొందరివి ఎందుకు కూల్చడం లేదు? అంతరార్థం సుస్పష్టం.

**ఆస్తుల ధ్వంసం, తద్వారా ఇమేజ్ హననం కూడా ఒక రాజకీయ ఆయుధమే! అక్రమ కట్టడాలను అడ్డుకోవడం తప్పుకాదు. కానీ ఆ పేరుతో చట్టాన్ని ఇష్టారాజ్యంగా వాడుకోవడం, ఒక్కొక్కరికి ఒక్కొక్కరకంగా వర్తింపజేయడం, తద్వారా వ్యక్తిత్వాల కూల్చివేతే అసలు సమస్య. హైడ్రా ద్వారా ప్రభుత్వం చేస్తున్నది ఇదే.**

ఈ నేపథ్యంలో అసలు గండిపేట (ఉస్మాన్‌సాగర్), హిమాయత్‌సాగర్ జలాశయాల పరిధిలో ఏం జరుగుతున్నది? తెలుసుకునేందుకు నమస్తే తెలంగాణ ప్రత్యేక బృందం అక్కడ పర్యటించింది. ఈ పర్యటనలో తెలుసుకున్న విషయాల ఆధారంగా..

**ఆయా ప్రముఖుల ఫామ్‌హౌస్‌లు, వాటి ఫొటోలు, గూగుల్ మ్యాప్‌ల సమాహారమైన కథనం నమస్తే పాఠకులకు ప్రత్యేకం.**

(గుండాల కృష్ణ)

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): నోరు మంచిదైతే ఊరు మంచిదైతదంటరు! అట్లనే సర్కారు ఉద్దేశం ప్రజా ప్రయోజనమైతే వీసమెత్తు అనుమానాలు తలెత్తవు. అంతకుమించి ఆరోపణలు అసలే ఉండవు. కానీ హైదరాబాద్ విపత్తుల నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ ఏజెన్సీ (హైడ్రా) పురుడుపోసుకొని నెల రోజులు కాకముందే అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి. దాని ప్రతి అడుగు అనుమానాలకు తావిస్తున్నది. హైడ్రా కమిషనర్‌గా ప్రభుత్వం నియమించిన ఏవీ రంగనాథ్ ట్రాక్ రికార్డ్‌పై ఏ ఒక్కరికీ సందేహాలు లేవు. కాకపోతే సర్కారు సైగలో... ఆక్రమణలను నిర్ధారించే ప్రభుత్వ శాఖ లోపభూయిష్ట నిర్ణయాలో... కారణమేదైనా! కండ్ల ముందు కనిపించే ఒక నిర్మాణాన్ని అక్రమమంటూ కూల్చివేసిన హైడ్రా... దాని పక్కనే ఉన్న దానిని విస్మరించడమంటే ఇంతకీ కూల్చినది అక్రమమా? వదిలేసినదీ సక్రమమా!? సూటి ప్రశ్నలకు జవాబు ఇవ్వాల్సిన బాధ్యత › 7వ పేజీలో

1. అసలు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్‌టీఎల్), బఫర్ జోన్‌లను నిర్ధారించింది ఎప్పుడు? అక్కడ హద్దురాళ్లున్నాయా? ఎఫ్‌టీఎల్ హద్దురాళ్లను పీకేసి, మట్టి నింపి, ఏండ్ల తరబడి ఫామ్‌హౌస్‌లు కడుతుంటే ప్రభుత్వాలు, విభాగాలు ఏం చేస్తున్నాయి? ఎఫ్‌టీఎల్‌కే హద్దురాళ్లు లేకపోతే ఇక బఫర్‌జోన్‌ను కనుక్కునేది ఎలా?

2. గండిపేట జలాశయం ఎఫ్‌టీఎల్ 1792 అడుగులా? లేక 1790 అడుగులా? ఈ జలాశయం నిర్వహణను చూసే జలమండలి రికార్డుల్లోనే రెండు రకాల ఎఫ్‌టీఎల్‌లు ఎలా ఉంటాయి? ఎఫ్‌టీఎల్‌ను రెండు అడుగుల మేర కుదించే అధికారం జలమండలికి ఉన్నదా?

3. ఎఫ్‌టీఎల్ మీద స్పష్టత లేదు. హద్దురాళ్లు లేవు. ఇలాంటప్పుడు హైడ్రా దేని ఆధారంగా ఏది ఎఫ్‌టీఎల్‌లో, ఏది బఫర్‌జోనో నిర్ణయిస్తున్నది? ఏ ప్రకారం కూల్చివేతలకు దిగుతున్నది? హైడ్రా ఏర్పాటు జీవో జాబితాలో పేర్కొనని గ్రామాల్లో (చిల్కూరు, హిమాయత్‌నగర్, అప్పోజిగూడ) సైతం హైడ్రా ఎలా కూల్చివేతలకు పాల్పడుతున్నది?

4. ఉత్తరాది రాష్ట్రాల్లో బుల్డోజర్ న్యాయం నడుస్తున్నది. అది తప్పని సుప్రీంకోర్టు, హైకోర్టులు తీర్పులిచ్చాయి. కారణం సర్కారే న్యాయం చెప్పడం! ఇప్పుడు హైడ్రా చేస్తున్నదీ అదే. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవడం తప్పు కాదు. కానీ ఆ పేరుతో నచ్చనివారి కట్టడాలను మాత్రమే ఇష్టారాజ్యంగా ఎట్లా కూల్చేస్తారు. కూల్చివేతకు అవసరమైన ప్రాసెస్ పాటించాలి కదా!

5. కబ్జాదారులు ఎంతటివారైనా వదిలిపెట్టే సమస్యే లేదని మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్తున్నారు. మరి అక్కడ అనేక నిర్మాణాలున్నా తెలంగాణకు చెందిన ఒక వ్యాపారవేత్త కట్టడాన్ని నోటీసులు కూడా ఇవ్వకుండా, సామాను కూడా తీసుకోనివ్వకుండా ఆసాంతం ఎందుకు కూల్చారు? ఆంధ్రాకు చెందిన నేత కట్టడం కూల్చివేతను ఢిల్లీ నుంచి ఫోన్ రాగానే ఎందుకు ఆపారు? మరిప్పటికైనా మంత్రులు చెప్తున్నట్టు ఈ ప్రభుత్వం చట్టాన్ని అందరికీ ఒకేరకంగా వర్తింపజేస్తుందా? ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న అందరి నిర్మాణాలనూ మిగతావారిలాగే కూల్చేస్తుందా? 111 జీవోలో అనుమతులన్నింటినీ సమీక్షిస్తుందా?

6. అక్రమ నిర్మాణం ఎంత తప్పో, ప్రభుత్వమే పక్షపాతపూరితంగా, చట్టాన్ని ఉల్లంఘించి, అక్రమంగా కూల్చివేయడమూ అంతే తప్పు! అక్రమ నిర్మాణాలను కూలుస్తున్న నెపంతో ప్రభుత్వం చేస్తున్న అక్రమాన్ని ప్రశ్నించొద్దంటే ఎట్లా?

7. 111 జీవో పరిధిలో నిర్మాణాలకు సర్పంచుల అనుమతి చెల్లదని, పంచాయతీ కార్యదర్శి అనుమతి ఉండాలని ప్రభుత్వ న్యాయవాది న్యాయస్థానానికి చెప్పారు. మరి ఈ రూల్ అందరికీ వర్తింపజేస్తారా? ఎందుకంటే సన్నిహితుడి పేరిట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉందంటున్న ఫామ్‌హౌస్‌కూ అనుమతిచ్చింది సర్పంచే! కేటీఆర్ మిత్రుడి ఫామ్‌హౌస్‌కూ అనుమతిచ్చింది సర్పంచే!

### • ఇది హైకోర్టు న్యాయం

కూల్చివేతలకు ముందు సంబంధిత అధికారి చట్టప్రకారం భవన యజమానికి నోటీసు ఇవ్వాలి కదా? నోటీసు ఇవ్వకుండా కూల్చివేయొచ్చా? ఏ అధికారం కింద కూల్చివేస్తారు? నోటీసు ఇవ్వాలి. ఆక్రమణదారుల, అనధికార నిర్మాణదారుల హక్కుల పత్రాలను ప్రాథమిక పరిశీలన చేయాల్సిందే. - ఆగస్టు 22న హైకోర్టు

### • ఇది హైడ్రా న్యాయం

కూల్చివేసిన తన నిర్మాణానికి సంబంధించి ఓ యజమాని హైడ్రా ఉన్నతాధికారి వద్దకు వెళ్లి 'సార్.. కూల్చివేసే ముందు కనీసం నోటీసులు ఇవ్వాలి కదా!' అని అడిగారు. అందుకు ఆ ఉన్నతాధికారి ఇచ్చిన జవాబు ఏమిటంటే 'అలా ముందస్తు నోటీసులు ఇస్తే, మీరు కోర్టుకు వెళ్తారుగా!' అని. ఎవరైనా కోర్టుకు వెళ్లే హక్కుని హైడ్రా ఎలా అడ్డుకుంటుంది. న్యాయం చెప్పాల్సింది కోర్టా? హైడ్రానా?

---



## అనిల్ అంబానీపై సెబీ వేటు

- స్టాక్ మార్కెట్ల నుంచి ఐదేండ్ల నిషేధం
- రూ.25 కోట్ల జరిమానా
- మరో 24 మందిపైనా కొరడా
- రిలయన్స్ హెచ్‌ఎఫ్‌ఎల్ నిధుల దుర్వినియోగమే కారణం › 15

## ఏసీబీకి చిక్కిన డిప్యూటీ సీటీవో

రూ.35వేలు లంచం తీసుకుంటుండగా పట్టివేత › 12





జర్నలిస్టులపై, బీఆర్‌ఎస్ కార్యకర్తలపై దాడిచేసిన గూండాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం డీజీపీని కలిసి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ నాయకులు జగదీశ్‌రెడ్డి, కోటిరెడ్డి, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, భాస్కర్‌రావు, కాలేరు వెంకటేశ్, గాదరి కిశోర్, రవీంద్రకుమార్, చిరుమర్తి లింగయ్య, రావుల శ్రీధర్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్ తదితరులు

# దాడిచేస్తే తిప్పికొడ్తం!

- శాంతియుత పద్ధతిలోనే మా నిరసనలు, పోరాటం
- మా ఓపికను చేతకానితనంగా భావించొద్దు
- రైతులకు జవాబు చెప్పలేని దద్దమ్మ రేవంత్‌రెడ్డి
- దమ్ముంటే రుణమాఫీపై పల్లెల్లో చర్చిద్దాం.. రా..!
- సొంతూరిలో మహిళా జర్నలిస్టులపై దాష్టీకమా?
- గూండాలతో బెదిరించి దాడులు చేయిస్తరా?
- తుంగతుర్తిలో కనుసైగతో పొట్టుపొట్టు కొట్టేవాళ్లు
- ఇక నుంచి మీ ప్రతి చర్యకు మా ప్రతిచర్య తప్పదు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్
- శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని డీజీపీకి వినతి
- రాష్ట్రంలో అరాచక పాలన: మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 23 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ కాలేదని పోస్టులు పెట్టినా పోలీసులు కేసులు పెడుతున్నారని, దాడులు చేస్తున్నారని బీఆర్‌ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై తాము కూడా అదే పద్ధతిలో స్పందిస్తామని, దాడికి ప్రతిచర్య తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని కోరుతూ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు శుక్రవారం డీజీపీ జితేందర్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో పిరికిపంద పాలన నడుస్తున్నదని, రైతులకు సమాధానం చెప్పలేని చేతకాని దద్దమ్మ సీఎం రేవంత్‌రెడ్డి అని విమర్శించారు. ఆయనకు పాలన చేతకాదని దుయ్యబట్టారు. రుణమాఫీ ధర్నాలు చేస్తుంటే రైతులు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, ఆఖరికి మహిళా జర్నలిస్టులపైనా కాంగ్రెస్ గూండాలు దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రుణమాఫీ, రైతు భరోసా పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుండటాన్ని నిరసిస్తూ రాష్ట్రంలోని అన్ని మండల, › 10వ పేజీలో

## 2 లక్షల పైన రుణాలకు కటాఫ్ డేట్

- గడువులోపు 2 లక్షల మీది మొత్తం చెల్లిస్తేనే మాఫీ
- 18 వేల కోట్లు చేశాం.. 12 వేల కోట్లు చేయాలి
- రేషన్‌కార్డు ప్రామాణికం కాదు: మంత్రి పొంగులేటి

### దశలవారీగా 2 లక్షలపైన మాఫీ

- కుటుంబం నిర్ధారణ కాని 4.24 లక్షల మంది కోసం ప్రత్యేక యాప్
- మరో 1.24 లక్షల మంది ఆధార్‌లో తప్పులు: మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఆగస్టు 23(నమస్తే తెలంగాణ): రూ.2 లక్షలకుపైగా ఉన్న రైతు రుణాల మాఫీకి త్వరలోనే కటాఫ్ తేదీని ప్రకటిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రూ.2 లక్షలకుపైగా రుణం ఉన్న అర్హులైన రైతులు ముందుగా ఆపై రుణాన్ని చెల్లించిన తరువాత మాఫీ చేస్తామని ప్రభుత్వం ముందే ప్రకటించిందని గుర్తుచేశారు. శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రుణమాఫీకి రేషన్‌కార్డు ప్రామాణికం కాదని, తెల్ల రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేస్తున్నామనేది పూర్తిగా అవాస్తవమని స్పష్టంచేశారు. ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ఎక్కడైనా అధికారులు తెల్ల రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటివరకు రూ.18 వేల కోట్ల రుణాలు మాఫీ చేశామని, ఇంకా రూ.12 వేల కోట్లు మాఫీ చేయాల్సి ఉన్నదని వెల్లడించారు. రూ.2 లక్షలకు పైబడిన రుణమాఫీకి నెలో, రెండు నెలలో కటాఫ్ తేదీ పెట్టి, రైతులు ఎక్కువ ఉన్న రుణాన్ని చెల్లించగానే వారి ఖాతాలో రూ.2 లక్షలు జమ › 11వ పేజీలో



సొసైటీ రుణాలు తీసుకోవడంతో అన్ని అర్హతలున్నా తమకు రుణమాఫీ జరగలేదని ఆరోపిస్తూ రెబ్బెన పీఏసీఎస్ ముందు రహదారిపై రాస్తారోకో చేస్తున్న రైతులు, నాయకులు

## మాఫీ మంటలు

- బ్యాంకుల ముందు కొనసాగుతున్న నిరసనలు
- నిర్మల్ జిల్లా పెంచికల్‌పాడులో రైతుల ధర్నా
- ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో రాస్తారోకో › 11

## రుణం కోసం పోయి హఠాన్మరణం

- కొత్త లోన్ కోసం వెళ్లగా బ్యాంకులో భారీ క్యూ
- రుణమాఫీ కాకపోవడంపై పోటెత్తిన రైతులు
- లైన్‌లోనే కుప్పకూలిన రైతు గవినోళ్ల కతలప్ప
- యాదాద్రిలోనూ మరో రైతుకు గుండెపోటు › 11